సేవలను పాడి రైతులకు చేరువ చేస్తాం : డిడి

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్: ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే అన్ని పథకాలు, సేవలు పాడి రైతులకు అందేలా చూడడమే తమ బాధ్యతని పశు సంవర్ధక శాఖ డివిజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాస నాయుడు అన్నారు. శనివారం ఇన్‌ఛార్జి డిడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో రెండు సార్లు వ్యాక్సినేషన్ చేస్తారన్నారు. ప్రస్తుతం ముద్దచర్మ (లంపిస్కిన్) వ్యాధికి టీకాలు వేస్తున్నారని, జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా రైతులు రాయితీలో అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల్లో 75 శాతం సబ్సిడీతో పశుగ్రాసం అందిస్తున్నామని, 50 శాతం రాయితీతో పశువులు దానా ఇవ్వడంతో పాటు లింగ నిర్ధారణ వీర్యాన్ని ఉపయోగించి పేయదూడలు మాత్రమే పుట్టే విధంగా ఉన్న అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఒక టీకా ఖరీదు రూ.500 ఉందని, దీన్ని రూ.150లకే అందించే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. అన్ని పశువులు ఆసుపత్రులలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తామని తెలిపారు.

స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించాలి

- మరో బషీర్‌బాగ్ పోరాటం తప్పదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష నాయకుల డిమాండ్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యుత్ వినియోగదారులకు డిస్కంలు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. వినియోగదారులపై మోపిన ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ భారాలను రద్దు చేయాలన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలనే చంద్రబాబు ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 'అదాని స్మార్ట్ మీటర్లు వద్దు-ట్రూఅప్ ఛార్జీలు రద్దు' అనే అంశంపై 'రౌండ్ టేబుల్ సమావేశం' మదనపల్లి పట్టణంలోని ఉపాధ్యాయ భవన్‌లో శనివారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలతో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని, ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరు కీలుబొమ్మలుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష పార్టీలు సమరశీల పోరాటం చేయడంతో మమతా బెనర్జీ ప్రభుత్వం బిగించకుండా వెనక్కి తగ్గిందన్నారు. చుట్టుపక్కల రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణలో స్మార్ట్ మీటర్లను బిగించలేదన్నారు. విద్యుత్ భారాల దెబ్బకు విజయనగరం, విశాఖపట్నంలో ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలు మూతపడ్డాయని, గార్మెంట్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. ఉన్న స్వదేశీ పరిశ్రమలను మూతవేయిస్తూ, విదేశీ కంపెనీలు ద్వారా ఉపాధి పెంచుతామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న జెన్‌కో నుంచి విద్యుత్ తీసుకోకుండా ప్రయివేట్ నుంచి అధిక ధరతో కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన ఆ భారాలు మోపుతున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో మరలా మరో విద్యుత్ పోరాటం నడపాల్సిన పరిస్థితిని చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాగానే బిగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై అదానికి టిడిపి లొంగిపోయిందని తెలిపారు. సెకి ఒప్పందానికి ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని విమర్శించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అదాని హబ్‌గా మారిపోతుందని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రజలతో ఓట్లు వేయించుకున్న వైసిపి, టిడిపి ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెకి ఒప్పందానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోర్టులో కేసులు వేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం గమ్మున ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఛార్జీలను పెంచబోమని చెప్పి రూ.15 వేలకోట్లు భారం ప్రజలపై టిడిపి మోపిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.విశ్వనాథ్, సిపిఐ నాయకులు కృష్ణప్ప, విద్యార్థి సంఘం నాయకులు నరసింహ, ఆటో యూనియన్ నాయకులు నాగరాజు సిపిఐ నాయకులు మురళి, మాధవ్, సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, చిన్నికృష్ణ, జయబాబు, అకిఫ్ పాల్గొన్నారు.

తనిఖీల నివేదికలపై చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

సంక్షేమ హాస్టల్లో, పాఠశాలల తనిఖీల నివేదికలపై చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా సాంఘిక, వెనుకబడిన తరగతుల, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలలో ఉన్న వసతులు తదితర అంశాల తనిఖీ పైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 156 సంక్షేమ హాస్టళ్లను, 2176 సంక్షేమ పాఠశాలలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. నీటి వసతి, మరుగుదొడ్లు, భోజనం తయారీ విధానం, తదితరాంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే తనిఖీ చేసిన హాస్టల్లో, పాఠశాలలపై నివేదికలను సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాల న్నారు. ఇప్పటివరకు అందిన నివేదికల పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. అత్యవసర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలను హాస్టల్లో, పాఠశాలల లోని పరిష్కరించాలన్నారు. కొన్ని హాస్టళ్ల, పాఠశాలలలో ఆర్ఒ ప్లాంట్లు పనిచే యకపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో రూరల్ మండల కమిటీలు, అనుబంధాల విభాగాలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ .. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టోపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసాగిస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, 20 లక్షల ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయలేదన్నారు. చంద్రబాబు పాలనతో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ..అనేక కార్యక్రమాన్ని రాయచోటి రూరల్ మండల పరిధిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యం, సత్యనారాయణరెడ్డి, బోరెడ్డి నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దేవేంద్ర, సుధాకర్, చరణ్, తిరుపాల్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, రమణ, సర్పంచ్ నాగేశ్వర, రఘునాథరెడ్డి, శంకరయ్య, మాజీ సర్పంచ్ రాజు, హరి, కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, అరుణ్ కుమార్‌రెడ్డి, శాతవాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, ఎంపిటిసిలు విశ్వనాథ నాయుడు, రామ్మోహన్ నాయుడు, గంగిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కడపపై కర్నూలు జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

ఎసిఐ సౌత్ జోన్ అండర్ -16 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో కడప జట్టుపై 66 పరుగుల తేడాతో కర్నూలు జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 157 పరుగులు చేసింది. కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 140 పరుగులు చేసింది. 141 పరుగుల విజయ లక్ష్యంతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 39.2 ఓవర్లలో 117 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమిని చవిచూసింది. కర్నూలు జట్టు లోని సాయి విజ్ఞ సద్వితంగా బౌలింగ్ ప్రదర్శించి ఆరు వికెట్లు తీసుకున్నాడు. రుత్విక్ కళ్యాణ్ రెండు, వివేక్ రెండు వికెట్లు తీసుకున్నారు.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో అనంతపురం జట్టుపై 75 పరుగుల తేడాతో నెల్లూరు జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 224 పరుగులు చేసింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 203 పరుగులు చేసింది. ఆరు వికెట్లు నష్టానికి 225 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 229 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. అనంతపురం జట్టులోని దేవాన్ష్ 5 వికెట్లు తీసుకోగా సంజయ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. దీంతో నెల్లూరు జట్టు 251 పరుగులను విజయ లక్ష్యంగా అనంతపురం జట్టు ముందు ఉంచింది. 251 పరుగుల విజయ లక్ష్యంతో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన జట్టు 43.5 ఓవర్లలో 175 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమిని చవిచూసింది. నెల్లూరు జట్టులోని నేత్రానంద 3, రిత్విక్ 3, విక్రాంత్ రెడ్డి 2, సుశాంత్ 2 వికెట్లు తీసుకున్నారు.

మూర్ఛ వ్యాధికి నేడు ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

మూర్ఛ వ్యాధిగ్రస్తులకు ఆదివారం అమ్మచెరువు మిట్టలో ఉన్న వెలుగు పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సెక్రటరీ ఎమ్.ఉదయ్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం ఉంటుందన్నారు. విజయవాడ జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎమ్‌డి, డిఎం స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తారన్నారు. ప్రతి 2 నెలలకు ఒకసారి 3వ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంట గంట వరకు డాక్టర్ పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తారన్నారు. మూర్ఛ వ్యాధితో (ఫిట్స్) ఇబ్బంది పడుతున్న వారు వైద్య శిబిరానికి హాజరై, ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చునన్నారు. కార్యక్రమానికి సి.జగదీష్ (రాయదుర్గం), కొండారెడ్డి (పులివెందుల), నరిసిరెడ్డి (కదిరి) తదితర ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. మొదటి నెల మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 77999 96609, 9440556284లలో సంప్రదించాలన్నారు. అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నర్సరీల నిర్వహణకు లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-బి.కొత్తకోట : నర్సరీల నిర్వహణకు లైసెన్సులు తప్పనిసరని జిల్లా ఉద్యాన అధికారి, ములకలచెరువు, బి.కొత్తకోట హెచ్ఒ సుభాషిణి తెలిపారు. శనివారం బి.కొత్తకోట మండలంలోని గ్రామాల్లో కూరగాయలు నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ యజమానులందరూ నాణ్యమైన, అధిక దిగుబడినిచ్చే కూరగాయల నారును ఉత్పత్తి చేసి విక్రయించాలని సూచించారు. నారు కొన్న ప్రతి రైతుకూ రసీదును ఇవ్వాలన్నారు. నర్సరీ చట్టం-2010 ప్రకారం ప్రతి నర్సరీని రిజిస్ట్రేషన్ చేయిం చుకుని యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని తెలిపారు. ఇందు కోసం దరఖాస్తు ఫారంతోపాటు రూ. 1000 చలానా చెల్లించి, సంబంధిత ధృవ పత్రాలను ఉద్యాన శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. నర్సరీ లైసెన్స్ గడువు ముగిసిన వారు తిరిగి లైసెన్సులను పునరుద్ధించుకోవాలని కోరారు. నర్సరీ చట్టాలను పాటించకపోతే యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనపు కొనుగోలు వివరాలు, నారు విక్రయాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

డాక్టరేట్ ప్రదానోత్సవ వేడుకలకు 'పసుపులేటి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-నందలూరు

అమెరికన్ విస్ డమ్ పీస్ విశ్వవిద్యాలయం ఈ నెల 27వ తేదీన వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన వారికి గౌరవ డాక్టరేట్, జీవిత సాఫల్య పురస్కారాలు అందజేసే కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్‌ను ఆహ్వానించింది. ఈ సందర్భంగా పసుపులేటి శివశంకర్ మాట్లాడుతూ పాండిచ్చేరిలో జరిగే ఈ కార్యక్రమంలో అమెరికన్ విస్ డమ్ పీస్ విశ్వవిద్యాలయానికి చెందిన పుస్తక ఆవిష్కరణ, విభిన్న రంగాలలో ప్రతిభ కల వ్యక్తులకు గౌరవ డాక్టరేట్ పురస్కారాల ప్రదానం ఉంటుందన్నారు.

చెరువులను తలపిస్తున్న గ్రామీణ రోడ్లు

- ఇబ్బందుల్లో ప్రజలు..పట్టని పాలకులు
- నడకదారే గ్రామస్తులకు శరణ్యం

నీటి కుంటను తలపిస్తున్న బండకాడపల్లి రోడ్డు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల రోడ్లు ఛిద్రమయ్యాయి. చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. ఓ మోస్తారు వర్షానికే గ్రామీణ రోడ్లన్నీ నీటి కుంటలను తలపిస్తున్నాయి. ఆ ప్రాంతవాసులు రాకపోకలు సాగించాలంటే నరకయాతన పడుతున్నారు. పాలకులకు, అధికారులకు పలుమార్లు విన్నవించినా, ఎన్నికల సమయంలో తప్ప అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరితో గ్రామంలో బస్సులు కూడా తిరగడం లేదు. రాకపోకలు సాగించాలంటే నడకదారే శరణ్యమవుతోంది. ఈ దయనీయ పరిస్థితులు మదనపల్లె మండలంలోని వలసపల్లె, కొత్తపల్లి, కోటావారిపల్లి పంచాయతీలోని పల్లెల్లో ఉంది. చెన్నై-ముంబై జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఈ గ్రామాలకు వెళ్లాలంటే సుమారు పది కిలోమీటర్ల మేర నడకమార్గాన్ని కొనసాగించాలి. పుంగనూరు రోడ్డు నుంచి ఈ పంచాయతీల పరిధిలో నాయనవారిపల్లి, బొగ్గిటివారిపల్లి, యర్రబెల్లి, గూటం వారిపల్లి, బండకాడపల్లి, బండకిందపల్లి, కొత్తిండ్లు, పాలెంపల్లి, బయలుకోన, అడవిలోపల్లి, పాకాలోల్లపల్లి, నారపాలపల్లి, కోటావారిపల్లి గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ అంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. ఈ గ్రామాల నుంచి పట్టణంలోకి ప్రతిరోజు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా కూలి పనులకు వెళ్లే వాళ్ళు, పెయింటర్స్, భవన నిర్మాణ కార్మికులు, విద్యార్థులు, రైతులు ఇక్కడి నుంచి వెళ్లాలంటే సొంత వాహనాలు అయినా ఉండాలి లేదా అద్దె ఆటోలపైన ఆధారపడాల్సి వస్తోంది. ఈ ప్రాంతంలో ఒక్క బస్సు కూడా లేకపోవడంతో పది గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడ్డాయంటే రోడ్లు ఛిద్రమై నీటి కుంటలను తలపిస్తున్నాయి. గ్రామస్థులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ మార్గంలో రోడ్డు నిర్మించడంతో పాటు ఆర్‌టిసి బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేంత వరకూ పోరాటం ఆగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకరయ్య, అక్బర్ తెలిపారు. సమ్మెలో భాగంగా మున్సిపల్ శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగం కార్మికులు శనివారం రిలేదీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు తీరని అలసత్వాన్ని ప్రదర్శిస్తుండడం దారుణమన్నారు. తమ న్యాయ సమ్మతమైన డిమాండ్ల సాధనకు కార్మికులు ఉద్యమిస్తుంటే అధికారులు, పాలకులు చూస్తూ మిన్నకుంటుండడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో సమ్మెను ఎట్టిపరిస్థితుతలోనూ విరమించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాలకు చెందిన 80 మందికిపైగా కార్మికులు పాల్గొన్నారు.

రాయచోటి : మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

కార్మికులతో చర్చించిన కలెక్టర్: స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నిర్వహిం పతలపెట్టిన ర్యాలీని ప్రారంభించేందుకు కలెక్టర్ చామకూరి శ్రీధర్ మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ర్యాలీ ప్రారంభం అనంతరం అక్కడే నిరసనదీక్షలు చేపడుతున్న కార్మికులతో మాట్లాడారు. సమ్మె వలన ప్రజలు తాగునీటికి ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమేర సమ్మెకు విరామం ప్రకటించి తాగునీరు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కార్మికులను కోరారు. కార్మిక యూనియన్ నేతలు శంకరయ్య, అక్బర్ మాట్లాడుతూ సమ్మె విరమణ అంశంలో తమ యూనియన్ అధినాయకత్వం ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు. నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీ లేఅవుట్‌లో ఐదుగురు ఇంజినీరింగ్ కార్మికుల చేత ఏడాదిపాటు పనిచేయించుకుని జీతాలు ఇవ్వలేదంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ వాసుబాబుతో మాట్లాడి కారణం తెలుసుకున్నారు. రెండు రోజులలో జీతాలు చెల్లించేలా చూస్తామంటూ కమిషనర్ కార్మికులకు తెలిపారు.

కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు : రిటైర్డ్ తహశీల్దార్

రాజంపేట అర్బన్ : పట్టణాన్ని సుందరీకరణగా, ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర వహించే పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదని హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ పి.వి.రమణ పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు గత నాలుగు రోజులుగా పురపాలక కార్యాలయం వద్ద సమ్మె చేపడుతున్న పారిశుధ్య కార్మికులకు హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కార్మికులతో కలిసి డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కార్మికులకు చాలీచాలని జీతాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా నోచుకోకుండా ప్రభుత్వాలు కార్మికుల కుటుంబాలను రోడ్డుకీడుస్తున్నాయని ఆరోపించారు. పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. పారిశుధ్య కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ, కోశాధికారి లక్ష్మీదేవి, ప్రసాద్, ఎం.రమణ, హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు కె.వి.చలపతి, ఎం.సుబ్బరాయుడు, ఇ.రామచంద్రయ్య, టి.సుబ్బ నరసయ్య, టి.సుబ్బారావు పాల్గొన్నారు.

రాజంపేట : సంఘీభావం తెలుపుతున్న హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు

నిరవధిక సమ్మెలోకి పారిశుధ్య కార్మికులు

మదనపల్లె అర్బన్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శనివారం నుంచి నిరువధిక సమ్మెలోకి వెళ్లారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి విధుల్లోకి వెళ్లకుండా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ సంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు చేసిన పనుల కారణంగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును తీసుకున్నారని చెప్పారు. అవార్డుకు కారకులైన కార్మికులు మాత్రం రోడ్లపైన తమ బాధను వెళ్ళగక్కుతుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా మంత్రి అవార్డు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు వాళ్లతో వెట్టిచాకిరి చేయించుకుని నామమాత్రపు జీతాలు ఇచ్చి ఇప్పుడు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా వారిని వదిలించుకున్నారని వాపోయారు. దినసరి కూలీలను అప్కాస్‌లో చేరుస్తామని మభ్యపెట్టి వారివద్ద లక్షల్లో దోచు కున్నారని, తీసుకున్న మొత్తాన్ని రికవరీ చేసి మోసపోయిన కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ పట్టణ కన్వీనర్ రామకృష్ణ, నాయకులు లక్ష్మీదేవి, కృష్ణప్ప, శ్రీనాథ్ సాయినాథ్, రాజు అరవింద్, గోపాల్, శ్రీరాములు, రామచంద్ర, రమణ, రెడ్డప్ప నారాయణ, ఖదీర్ పాల్గొన్నారు. ఐటియుసి రాష్ట్ర కన్వీనర్ జి.కృష్ణమూర్తి వీరికి మద్దతిస్తూ సమ్మెలో కూర్చొన్నారు.

షెడ్డు కూల్చివేతపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో జూన్ 13 శుక్రవారం రాత్రి రేకుల షెడ్డును కొందరు జెసిబిలతో కూల్చివేసిన సంఘటనపై మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర విచారణ చేపట్టారు. శనివారం ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల వారిని విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సిఐ జీవన్ గంగాధర్‌నాథ్ బాబు మాట్లాడుతూ రేకులు షెడ్డును రఫిక్ అద్దెకు తీసుకొని చికెన్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పిటిఎం మండలం మద్దిరెడ్డిగారిపల్లెకు చెందిన చంద్రమోహన్‌రెడ్డి, బి.కొత్తకోట పట్టణానికి చెందిన కొందరు ఆస్తి తమదంటూ అనుచరులతో వచ్చి జెసిబి సాయంతో రాత్రికిరాత్రే షెడ్డును పడగొట్టినట్లు బాధితుడు, స్థలం యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

పోలీసుస్టేషన్‌లో డిఎస్‌పి మహేంద్ర రికార్డులు పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పలుకేసులలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను పరిశీలించి బహిరంగ వేలం వేయాలని సూచించారు. బారీ కేడ్లు నిరుపయోగంగా స్టేషన్‌లో ఉంచే బదులు వినియోగంలోకి తీసుకొని వచ్చి రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐ జీవన గంగానాథ్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న డిఎస్‌పి మహేంద్ర

అమానవీయం

ప్రజా'దృష్టి'

ఉభయ జిల్లాల్లో ఇటీవల చోటుచేసుకున్న ఘటనల్ని, పాలకుల స్పందనలను పరిశీలిస్తే ఆందోళన కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని రెడ్డిపల్లి చెరువుదగ్గర మామిడికాయల లారీ బోల్తా పడిన ఘటన, కడప జిల్లా జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోట పర్యాటక ప్రదేశంలో విద్యార్థిని హత్యకు గురవడం, తాజాగా చాపాడులో భార్యను భర్త హత్య చేసిన నిందితుడు లొంగిపోయిన ఘటనల్ని పరిశీలిస్తే విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రధానమైన ఘటన మామిడికాయల లారీ బోల్తా. 22 మంది ప్రాణాలు ప్రమాదంలో పడిన సంగతి తెలిసిందే. లారీ బోల్తా ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడడం, మరో తొమ్మిది మంది మరణించడం, మరో నలుగురు స్వల్ప గాయాలతో కూడిన ప్రమాదం చోటుచేసుకుంది. లారీబోల్తా ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గర నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు స్పందించడం, ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించడం ఘటన తీవ్రతకు అద్దం పట్టింది. రాజకీయ నాయకుల స్పందన వరకు బాగానే ఉంది. ప్రభుత్వ స్పందన ఆశించినరీతిలో లేకపోవడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటన దగ్గర నుంచి ఇతర ఆదుకునే సహాయం వెలుగు చూడలేదు. మెరుగైన వైద్యాన్ని అందించాలనే కోరడం మినహా తుంటెముకలు, పక్కటెముకలు విరిగిన బాధితుల పరిస్థితేమిటనే ఆలోచన చేయకపోవడం ఆందోళన కలిగించింది. తుంటి, పక్కటెముకలు విరిగిన బాధితులు నెలల తరబడి కోలుకునే అవకాశాలు ఉంటాయనే సంగతి అందరికీ తెలిసిందే. బాధితుల సంక్షేమంపై దృష్టి సారించి ఉంటే బాగుండేది. ఎర్రగుంట్ల మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థి వైష్ణవి హత్య మిస్టరీగా మారింది. కర్నూల్ రేంజ్ డిఐజి, కడప జిల్లా ఎస్‌పి, డిఎస్‌పి స్థాయి పోలీసు అధికారుల సీనియారిటీ హత్య కేసు ఛేదనలో వెలవెలబోతోంది. ప్రొద్దుటూరు కళాశాల నుంచి బైక్‌పై వెళ్లిన యువతీ, యువకుల్లో యువకుడు అమ్మాయిని అక్కడే వదిలేసి తిరిగి రావడానికి గల కారణాలు ఏమిటో తెలియడం లేదు. అసలు ఇద్దరు ఎందుకు వెళ్లారు...ఎందుకు అమ్మాయిని అక్కడే వది లేసి ఎందుకు రావాల్సి వచ్చిందో తెలపడం లేదు. ప్రేమికుడైన యువకుడికి, తల్లిదండ్రులకు తెలియకుండా ఎవరు హత్య చేసి ఉంటారో అంతు చిక్కని పరిస్థితి నెలకొంది. హత్య కేసు వెనుక రాజకీయం ఏమైనా నడుస్తోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్లే పోలీసులు వాస్తవాలను వెల్లడించడం లేదా సంశయాలూ ఉన్నాయి. పోలీసులు వైష్ణవి హత్యకు దారి తీసిన ప్రాథమిక కారణాలను సకాలంలో వెల్లడించడం లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతుండడం గమనార్హం.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్లాస్టిక్ కాలుష్యంతో పెనుప్రమాదం : కలెక్టర్

రాయచోటి : ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి- రాయచోటి

ప్లాస్టిక్ కాలుష్యం వల్ల భూగర్భ జలాలకు ప్రమాదం ఏర్పడుతోందని, ప్రత్యామ్నాయంగా కాటన్ జౌళి బ్యాగులను ప్రజలందరూ వినియోగించాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తాంతంతో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జు0లై మూడో శనివారం 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' అనే థీమ్‌తో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం ముఖ్యంగా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల ప్రజల్లో అవగాహన ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల వర్షపు నీరు భూమిలో ఇవ్వడం తగ్గి నీటి కొరత ఏర్పడుతుందన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు తగ్గుతాయని భూమి కాలుష్యం జరుగుతుందని అలాగే వాయు కాలుష్యం కూడా ఏర్పడుతుందన్నారు. మన పెద్దలు పూర్వం ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు ఇంటి వద్ద నుండే ఏదైనా బ్యాగు తీసుకు వెళ్లే వారని ఆ పద్ధతిని మనం మళ్లీ అలవర్చుకోవాలన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంచుకొని గుడ్డతో తయారుచేసిన బ్యాగులను వినియోగాన్ని పెంచేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది అన్ని రకాల చిన్న, పెద్ద వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని చెప్పారు. గుడ్డతో తయారు చేసే బ్యాగుల తయారీని మహిళా సంఘాల ద్వారా తయారీని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామీణ స్థాయి సచివాలయాల వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నట్లుగా పేర్కొన్నారు. పాఠశాలలు కళాశాలలో పిల్లలకు అవగాహన కల్పించి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం రాయచోటి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తంతో పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు, ప్రజలతో కూడిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చివరిగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో అందరం భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాయచోటి తహశీల్దార్ నరసింహ కుమార్, మున్సిపల్ కమిషనర్ వాసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **రాయచోటి అర్బన్ :**పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెసి ఆదర్శ రాజేంద్రన్ పిలుపునిచ్చారు. రూరల్ మండలం చెన్నముక్కపల్లెలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన అధికారులతో కలసి పాల్గొన్నారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేష్‌బాబు, మండల ప్రత్యేకాధికారి నాగభూషణం, చెన్నముక్కపల్లె జడ్పీహైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరు పాల్గొన్నారు. **కలకడ:** మండల కేంద్రమైన కలకడలో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని ఎంపిడిఒ దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పురవీధుల్లో ఎంపిడిఒ, సచివాలయం సిబ్బంది, స్థానిక పాఠశాల విద్యార్థులచే ఘనంగా ర్యాలీ నిర్వహించిన తెలిపారు. అనంతరం స్థానిక పోలీసుస్టేషన్, బస్టాండు ఆవరణలో విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ప్రతాపరెడ్డి, ఎంఇఒ మునీంద్రనాయక్, ఎపిఎం పురుషోత్తంరెడ్డి, ఎపిఒ సుజాత, పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** కొత్త బోయినపల్లి ఎస్‌జెఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు ఓబులేసు, పి.జనార్దన్, బి.శేషగిరి, ఎస్.వి.రామరాజు, ఎ.శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్ రావు, ఎం.చెన్న కేశవులు, పి.విజయ బాస్కర్, శ్రీరాములు, అనిల్ కుమార్, ఎన్.రాజయ్య, అమరావతి, ప్రణవి, సువర్ణ సుందరి, దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ పాల్గొన్నారు. **శ్రీచైతన్య పాఠశాలలో..** ప్రధానోపాధ్యాయులు ఆకేపాటి సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ బాలాజీ ఆధ్వర్యంలో 'గ్రీన్ ఇండియా మిషన్' స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ మదన్ మోహన్, డీన్ జగన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** జడ్పీ హైస్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో కలసి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు, హెచ్ఎంలు అంజాద్‌అలీఖాన్, భాస్కరన్, ఎపిఒ రమేష్, ఎపిఎం మురళి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు వెంకట గోపాల్, మాధవి, గురప్ప, భాస్కర, సుధాకర పాల్గొన్నారు. **కలికిరి:** ప్లాస్టిక్ నిషేధంపై కలికిరిలో ఎంపిడిఒ భానుమూర్తుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రియాజ్ అహ్మద్, ఇఒ అశోక్, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రామాపురం:** మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జాషువా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో అక్రమ కేసులు : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో రాజకీయ కక్షతో అక్రమ కేసులు అధికమయ్యాయని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తిని పదేపదే ప్రజల్లో చెడ్డగా చేసేందుకు అక్రమ కేసులు పెట్టడం 14 నెలలుగా చోటు చేసు కుంటోందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్‌బుక్ రాజ్యాం గం పేరుతో వారికి నచ్చని వ్యక్తులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసు పెట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడి నప్పటి నుంచి ఎటువంటి విచారణ లేకుండా పదేపదే తప్పుడు కథనాలు రాస్తూ వ్యక్తిగతంగా నాయకులు మనోభావాలను దెబ్బతీస్తున్నారని చెప్పారు. అగ్నిప్రమాదాన్ని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అంటగట్టారని, దానిపై అతిగతి లేదన్నారు. లిక్కర్ స్కాం అంటున్నారని, మొదటగా రూ.50వేల కోట్ల అవినీతి అన్నారని, తర్వాత రూ.30 వేల కోట్లు, ఆ తర్వాత రూ.18వేల కోట్లు, చివరకు రూ. మూడు వేల కోట్లు అని మళ్ళీ రెండువేల కోట్ల చిల్లర అంటు న్నారని తెలిపారు. కేసుకు సంబంధం లేని కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డిను ప్యానిక్ చేసి ప్రజల్లో వైసిపిని డ్యామేజ్ చేయాలనే కుట్రపురితంగా వ్యవహా రించారన్నారు. చంద్రబాబు అనేక కేసుల్లో స్టే తెచ్చుకున్న వ్యక్తి అని, 2014 నుంచి 19 వరకు చేసిన స్కిల్ డెవలప్మెంట్, లిక్కర్ వంటి అనేక అవినీతి కేసులున్నాయన్నారు. చంద్రబాబు సత్యహర్శింద్రుడు స్కిల్ డెవలప్మెంట్, హవాల, వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసి వేలకోట్లతో విదేశాలకు పారిపోయిన సంఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించుకోంటావా? అంటూ సవాల్ విసిరారు. వేలకోట్లతో విదేశాలకు పారిపోయిన వ్యక్తిని చంద్రబాబు సచివాలయంలోపై స్థానం కుర్చోబెట్టాడన్నారు. వైసిపినాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టి ఏ ఒక్కటి నిరుపించలేకపోయారని చెప్పారు. రాజంపేట ఎంపీగా మూడుసార్లు ఈ ప్రాంత ప్రజలు మిథున్‌రెడ్డిని పార్లమెంటుకు పంపించారన్నారు. మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులు ఖండిస్తున్నట్లు ఈ ప్రాంత ప్రజలకు మేలు చేసిన ఆయనకు అండగా నిలబడతామని తెలిపారు. **రాయచోటి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీ యంగా ఎదుర్కోలేక కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేస్తోందని వైసిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జానం రవీంద్ర యాదవ్, రేపన సంజీవయ్య, హజ్రత్, ఖాదర్ వలీ, క్రిష్ నవాజ్ పాల్గొన్నారు. **వీరబల్లి:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే దుర్మార్గమైన పరి పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి సంక్షేమానికి కాకుండా అరెస్టుల మీద దృష్టి పెట్టారని, ఎవరిని అరెస్టు చేస్తే వైసిపి దెబ్బతింటుందో వారిని దశలవారీగా అరెస్టులు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు.

ఆధిపత్యం కోసం తెలుగు తమ్ముళ్ల ఘర్షణ

- సినీ ఫక్కీలో దాడి
- సైదాపురం వద్ద ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీ
- రాడ్లతో తలలు పగలగొట్టిన దుండగులు

తీవ్రంగా గాయపడిన ఇరుగ్రూపులకు చెందిన వ్యక్తులు

ప్రజాశక్తి - తొండూరు : మండలంలోని ఇనగలూరు గ్రామంలో ఆధిపత్యం కోసం రక్తపాతం చోటు చేసుకుంది. టిడిపిలో ఇరు గ్రుపులకు చెందిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం ఉదయం సైదాపురం వద్ద ఈ దారుణం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న సమర సింహారెడ్డి, హరికిషోర్ రెడ్డిని ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టి రాడ్లతో దాడికి దిగారు. ఈ దాడిలో ఇద్దరికీ తలపై తీవ్ర గాయాలై రక్తపు మడుగులోకి కూలిపోవడం వల్ల పరిస్థితి విషమంగా మారింది. దీంతో వారిని స్థానికులు తక్షణమే పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కడపకు రిఫర్ చేశారు. ఇరు గ్రూపులు గతంలోనూ పరస్పర ఘర్ష ణలకు పాల్పడినట్టు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఇరు గ్రూపులపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

రహదారి ప్రమాదాల నియంత్రణే పోలీసుల లక్ష్యమని ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్ర త్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్‌లు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్లు ధరిం చేలా ఓవర్ స్పీడ్‌తో వెళ్లకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయ రాదని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

వినూత్న ఆలోచన శైలిని అలవర్చుకోవాలి : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్

సమాజంలోని సమస్యలు పరిష్కరించేలా వినూత్న ఆలోచన శైలిని విద్యార్థులు అలవర్చుకోవాలని విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. డిగ్రీ, బిఎడ్, బిపిఎడ్, లా విద్యా సంస్థలకు అఫిలియేషన్ ప్రాసెస్ మొదలు పెట్టే ముందు ఆయా విద్యా సంస్థల యజమానులు, ప్రధానాచార్యులతో శనివారం విశ్వవిద్యా లయంలోని శ్రీ అన్నమాచార్య సేనెట్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం ద్వారా ఇష్టమైన కోర్సును ఎంపిక చేసే అవకాశాలు ఉన్న నేటి తరుణంలో విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే వాటిని డిగ్రీలో అందుబాటులోకి తేవాలన్నారు. జాతీయ విద్యా విధానం- 2020 ద్వారా విద్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఉదహరించారు. విద్యా సంస్థల యజమానులు ప్రధానాచార్యులు నిజాయతీతో పనిచేయాలని, మంచి విద్య ను విద్యార్థులకు అందించి మంచి యువతను దేశానికి అందించాలని, జాబ్ సీకర్స్‌ను కాకుండా జాబ్ ప్రొవైడర్స్‌ను తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య కె. రఘు బాబు పాల్గొన్నారు.

అవినీతిని వెలికి తీస్తాం : వైసిపి

ప్రజాశక్తి - కడప

బుగ్గ వంక జంగిల్ క్లియరెన్స్‌లో చోటు చేసుకున్న అవినీతిని వెలికి తీస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అన్నారు. ఈస్ట్ జోన్ విస్తృత స్థాయి సమావేశం, 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం శనివారం ఐఎంఎ హాల్, మున్సిపల్ గ్రౌండ్ సమీపంలో నగర ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప శాసన సభ్యురాలు, ఆమె భర్త శ్రీనివాసరెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలనే మళ్లీ తేదీలు మార్చి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులకు ప్రస్తుతం రిబ్బన్ కటింగ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. కడపలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అవినీతి, మట్టి మాఫియా, ప్రజల మీద దౌర్జన్యాలు జరుగుతున్నాయని, ఇవన్నీ కడప నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు .కడప శాసన సభ్యురాలు చుట్టూ ఉండేవాళ్లంతా భూ కబ్జాలు, అవినీతి చేసే వారేనని విమర్శించారు. ప్రజల సమస్యలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత లాభాలు కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి 50కి 50 స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందైనా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన కలకడలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు కలికిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముబారక్ అలీ తెలిపారు. మండల కేంద్రమైన కలకడలో నీటి ఎద్దడి తీవ్రత అధికంగా ఉండటంతో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో తాగునీటి బోరు ఏర్పాటు చేసేందుకు సుముఖత తెలిపి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మధుసూదన్ స్పందించి తాగునీటి ఎద్దడి నివారణకు బోరును వేయించినట్లు తెలిపారు. వీలైనంత తొందరలో బోరుకు మోటారు ఏర్పాటు చేసి కలకడలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడతామని తెలిపామన్నారు. కార్యక్రమంలో టిడిపి కలకడ యూనిట్ ఇన్‌ఛార్జ్ వై.జిలానిబాషా, బూత్ కన్వీనర్ బి.జాఫర్ హుస్సేన్, నాయకులు ఇర్ఫాన్‌బాషా, ఖాజా హుస్సేన్, ముబాష్ పాల్గొన్నారు.

ఘనంగా రెడ్డిసాహెబ్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పుట్టిన రోజు వేడుకలు శనివారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు శాలువా, గజమాలలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మీనా కుమారి, మహమ్మద్ షరీఫ్, ఖాదర్ బాషా, ముబారక్ ఖాన్, మహమ్మద్ రఫీ, ఈశ్వరయ్య, శరత్ కుమార్ రెడ్డి, రవీంద్ర, మహబూబ్ పీర్, నాగరాజ, పాలెటి, మహమ్మద్ అలీ, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఏపి ఎడారే

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కృష్ణా నదికి ఎగువ రాష్ట్రమైన తెలంగాణ కృష్ణా నది మీద అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలు పూర్తయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎడారి అవుతుందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్‌లో 817.50 అడుగుల నుంచి ఏడాదికి 90 టిఎంసీలు ఎత్తి పోసే విధంగా పాలమూరు-రంగారెడ్డి, 30 టిఎంసీలు ఎత్తి పోసే విధంగా డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను తెలంగాణా రాష్ట్రం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులు అక్రమ ప్రాజెక్టులు బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు లేవన్నారు. కేంద్ర జల సంఘం, కృష్ణా బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు కూడా లేవన్నారు. విభజన చట్టంలో వీటి ప్రస్తావన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ ప్రాజెక్టులు అనుమతులు లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్నట్లు చెప్పారు. అయినా తెలంగాణ ప్రభుత్వం దౌర్జన్యంగా నిర్మిస్తోందన్నారు. రెండు ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, వెలిగొండ, ఎస్‌ఆర్‌బిసి, నాగార్జున సాగర్, కృష్ణా డెల్టాకు నీరు అందక 50 లక్షల ఎకరాల సాగు భూమి బీడుగా మారుతుందని వివరించారు. తాగునీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. జల విద్యుత్ ఉత్పత్తికి నీరు లేక రాష్ట్రం అంధకారం అవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలు మూత పడతాయన్నారు. ఇంత ప్రమాదం ముంచుకొస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు ఉండటం శోచనీయమని విమర్శించారు.

మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి - కడప అర్బన్

కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్చిన్నం చేసుకుంటున్నారని, సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే, వినియోగించే వారి వివరాలను పోలీస్ శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ హై స్కూల్ మెయిన్‌లో ఎస్‌పి ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు, హత్యలకు సైతం పాల్పడుతూ మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీ సమీప ప్రాంతాలలో కానీ, మీరు నివసించే చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలు కంటే వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్‌తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుంచి దూరమవుతున్నారన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

అన్నదాన కేంద్రానికి రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మల్లయ్యకొండ మల్లికార్జున సువామి అన్నదాన ట్రస్ట్ సభ్యులు శనివారం వైసిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటిలోని ఆయన నివాసంలో కలసి శాలువాతో సన్మానించి మల్లికార్జున స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కేంద్రం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అన్నదాన సత్రం అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తానని చెప్పారని చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి చెప్పారు

అన్నదాన ట్రస్టు సమావేశం: మల్లయ్య కొండ కింద శ్రీ మల్లికార్జున స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ (అన్నదాన ట్రస్ట్) భవనంలో శనివారం ట్రస్ట్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ట్రస్టును భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు దాతల నుండి వచ్చిన చేపట్టిన పనులు జరుగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు. సభ్యులందరితో సూచనలు, సలహాలు తీసుకున్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ ట్రస్ట్ సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సభ్యులు నారాయణరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మగ్గాల నరసింహయ్య, బాలకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, దాత గుప్తా శేఖర్ గుప్తా, రామ్మూర్తి, కరీం పాల్గొన్నారు.

బాలసుబ్రమణ్యంను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రొఫెసర్ విద్యాధరిని సన్మానిస్తున్న చైర్మన్, ప్రిన్సిపల్

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి : చైర్మన్

ప్రజాశక్తి-రామాపురం

ఆధునిక డిజిటల్ యుగంలో విద్యార్థులకు సిద్ధాంత జ్ఞానంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యం సంపాదించడం చాలా అవసరమని బిట్స్ కళాశాల చైర్మన్ మన్నూరు భాస్కర్, ప్రిన్సిపల్ ఎసిఎస్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని బిట్స్ కళాశాలలో మూడు రోజులపాటు డిజిటల్ సిస్టం డిజైన్ విత్ సిమ్యులైజేషన్ టూల్స్ డిజిటల్ వ్యవస్థల రూపకల్పనపై బీటెక్ సెకండియర్ విద్యార్థులకు హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ నిర్వహించారు. శనివారం మూడో రోజు ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ వల్ల విద్యార్థులు జ్ఞానాన్ని పెంచుకోవడం, డిజిటల్ సిస్టం డిజైన్ రంగంలో స్వయంగా ప్రయోగాలు చేయడానికి సిమ్యులైజేషన్ సాధనకు నేర్చుకోవడానికి ఎంత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ నైపుణ్యంతో భవిష్యత్తులో అకాడమిక్ ప్రాజెక్టులో పరిశోధనలకు పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి వర్క్ షాపులను పాల్గొని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు ఈ వర్క్‌షాప్‌కు విటి నుండి పిహెచ్‌డి చేసి 20 సంవత్సరాలు అనువగలిగిన ప్రొఫెసర్ విద్యాధరి మార్గదర్శకాలుగా వ్యవహరించారు. వర్క్‌షాప్‌లో సమన్వయకర్తలుగా సుమియా సుల్తానా వ్యవహరించారు.

ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- బి.కొత్తకోట

తిరుపతి పర్యటనకి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 30, 31వ తేదీల్లో బెంగళూరు నగరంలో జరిగే తన కుమారుడు శ్రీకాంత్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జి.శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. రాజకీయాల్లో తనకు చంద్రబాబు నాయుడు స్ఫూర్తి అని తెలిపారు. అరుదైన రాజకీయ నాయకులలో చంద్రబాబు ఒకరని, హుందాగా వ్యవహరించడం ఆయన నైజమని కొనియాడారు.

పులివెందుల ఆర్‌డిఒతో మాట్లాడుతున్న యురేనియం బాధిత రైతులు

టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచొద్దు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచవద్దని యురేనియం బాధిత గ్రా మాల రైతులు ఆర్‌డిఒ చిన్నయ్యను కోరారు. వేముల మండలంలోని మబ్బు చింతలపల్లి సమీపంలో ఉన్న యురేనియం కర్మాగారం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం పులివెందుల పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుని యురేనియం కంపెనీ నుండి వచ్చే వ్యర్థాలను నిలువ చేసే టెయిలింగ్ పాండ్ ఎత్తును పెంచడానికి వీల్లేదన్నారు. టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేం దుకు తాము అనుమతి ఇచ్చేదిలేదని పేర్కొన్నారు. తాము అనుమతి ఇవ్వాలంటే సంబంధించిన భూముల రైతులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెయిలింగ్ పాండ్ వల్ల ఆయా గ్రామాల్లో ఎక్కువగా ఆరోగ్య సమస్యలు వస్తు న్నాయని తెలిపారు. గర్భం రావడం లేదని, వచ్చినా మధ్యలోనే పోతోందని వివ రించారు. ప్రస్తుతం గ్రామంలో నివసిస్తున్న ప్రజలు, పశువులకు చర్మ వ్యాధులు, అంటువ్యాధులు, కీళ్ల క్యాన్సర్ వంటి రోగాలతో బాధ పడుతున్నామన్నారు. పూర్తిస్థాయిలో తమకు న్యాయం జరిగితేనే ఎత్తు పెం చేందుకు ఒప్పుకుం టామన్నారు. ఆర్‌డిఒ స్పందిస్తూ టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు కాకుండా మరమ్మతుల కోసం రెండు రోజులు మట్టి తోలుకునేందుకు అవకాశం కల్పించాలని రైతులను వారు అంగీకరించారు.

నేడు విరూపాక్షమ్మతల్లికి బోనాలు

ప్రజాశక్తి - చిన్నమండెం : మండలంలోని పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇలవేల్పు శ్రీ శ్రీ విరుపాక్షమ్మ తల్లికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆదివారం వారిచ్చే విందులో భాగంగా వంటల కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలించి అన్ని ఏర్పాటు చేయించారు. విందు కార్యక్రమానికి వచ్చే అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయించారు. విందు కార్యక్రమానికి విశేష సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు ప్రజలు నాయకులు హాజరుకావాలని ఆకాంక్షించారు.

విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - చాపాడు : గండికోటలో ఈనెల14న విద్యార్థిని హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మైదుకూరు పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో విద్యార్థినిలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలను హత్య , అత్యాచారాలు వంటి దారుణానికి పాల్పడడం పరిపాటిగా మారిందన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని తెలిపారు. ప్రొద్దుటూరులో చదువుతున్న అమ్మాయి గండికోటలో శవమై కనిపించడం విచారక రమని చెప్పారు. ప్రేమ, పరువు పేరుతో విద్యార్థినులను చంపడం ఘోరమని తెలిపారు. రాష్ట్ర హోమ్ మినిస్టర్ హత్యకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతం గండికోటలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గండికోటలో గత కొంతకాలంగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుందన్నారు.

సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - వల్లూరు : విద్యార్థులు మొబైల్స్ ఫోన్స్‌లో సామాజిక మాధ్యమాల్లో వీక్షించేటప్పుడు ఎంత సమాచారం తీసుకోవాలో అంతే తీసుకొని మిగతాది వదిలే యాలని కమలాపురం సిఐ రోషన్, కడప ఈదుర్‌బాషా పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎపి మోడల్ కళాశాలలో ఎస్పి ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు పిల్లలపైనా జరుగుతున్న నేరాలను నియంత్రించాలన్నారు. మంచి స్పర్శ ,చెడు స్పర్శ, ఫోక్స్ చట్టం, ఈవ్ టీజింగ్ ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలలో జరిగే మోసాలు, శక్తి యాప్ ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్స్ 112, 181,1098, 1930 లను సంప్రదించాలన్నారు.

మాతృ మరణాలను నివారించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు పేర్కొన్నారు. శనివారం డి ఎం అండ్ హెచ్ ఒ కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులను గుర్తించి వారికి పౌష్టికాహారం అందుతుందా లేదా తెలుసుకోవాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో ప్రసవిస్తే అన్ని రకాల జాగ్రత్తలు డాక్టర్లు తీసుకుంటారని పేర్కొన్నారు. గర్భినిని 12 వారాల లోపు గుర్తించాలని తెలిపారు.